జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
సోమవారం | 30 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 4



## డిజిటల్ కంటెంట్ తో మెరుగైన బోధన



2లో...



### అనిల్ జాదవ్ యువసేన ఆధ్వర్యంలో

# కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం

*బజార్ హత్నూర్, డిసెంబర్ 29, ప్రజా జ్యోతి*

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయి అనిల్ జాధవ్ యువసేన ఆధ్వర్యంలో క్రికెట్, కబడ్డీ టౌర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరయిన మాజీ మంత్రి జోగు రామన్న మరియు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్, ముందుగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో అంబెడ్కర్ విగాహనికి పూలమాల వేసి నివాళులర్పించి గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించి అనిల్ జాధవ్ యువసేన బజార్ హత్నూర్ ఆధ్వర్యంలో చిలుకూరి శరత్ కృష్ణ ప్రత్యేక చొరవతో ప్రారంభమైన భగత్ వినోద్ స్మారక కబడ్డీ టౌర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి జోగు రామన్న మరియు, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ. 15,000 లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ బజార్ హత్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సహకారంతో ఈనెల 5వ తేదీన ప్రారంభమైన జిల్లా స్థాయి క్రికెట్ టౌర్నమెంట్ ఈరోజు ముగింపు సందర్భంగా ముఖ్యఅతిథులుగా

మిగతా 2లో...



## విశ్వశాంతి యాగానికి రూ.లక్ష విరాళ మిచ్చిన కంది శ్రీనివాసరెడ్డి

*ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 29, (ప్రజాజ్యోతి)*

గత ఐదు రోజులుగా ఆదిలా బాద్ పట్టణంలోని డైట్ కళాశా ల మైదానంలో జరుగుతున్న వి శ్వశాంతి మహాయాగాన్ని అది లాబాద్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి సంద ర్శించారు. యాగం నిర్వహిస్తు న్న స్వామీజీ కృష్ణ జ్యోతి స్వ రూపానంద స్వామి ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కార్యక్రమంలో అన్న దానం నిర్వహణ కోసం తన వంతుగా కంది శ్రీనివాసరెడ్డి ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. మిగతా రోజుల్లో జరిగే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఆయన నిర్వాహ కులకు తెలియజేశారు. అనం తరం యాగ శాలలను దర్శిం చుకుని పూజలు చేసారు. ఆయన వెంట నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్లు సంద నర్సింగ్, బండారి సతీష్, యెల్మెల్వార్ రామ్ కుమార్, తుమ్మల వెంకట్ రెడ్డి, ఐఎన్ టి యూ సి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్, పద్మశాలి సంఘం తాలూకా అధ్యక్షులు బొమ్మకంటి రమేష్, పట్టణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బూర్ల శంకరయ్య, కార్యదర్శి దాసరి ఆశన్న, నాయకులు ఎల్మరామ్ రెడ్డి, డేరా కృష్ణా రెడ్డి, చిలుకూరి సతీష్, అఖిల్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, రమేష్, లోకారి పోశెట్టి, రాకేష్, చంటి, మహిళా నాయ కురాలు శ్రీలేఖ ఆదివాసీ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతో గ్రామాల అభివృద్ధి సాధ్యం : ఎంపీ జీ నగేష్



2లో...

## ఆరిజిన్ డైరీ ఎండి ఆదినారాయణపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

*బెల్లంపల్లి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)*

బెల్లంపల్లి పట్టణంలోని రామ టాకీస్ ప్రాంతంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆరిజిన్ డైరీ ఎండి కందిమల్ల ఆదినారాయణపై దాడికి పాల్పడ్డారు. తన స్నేహితుడు సుధాకర్ తో కలిసి కటింగ్ చేసుకునేందుకు హెయిర్ కటింగ్ షాప్ కు వచ్చాడు. షాపులో గిరాకి ఉండడంతో వీరిద్దరూ బయట నిలబడ్డారు. ఇంతలో ఆరుగురు వ్యక్తులు ఆదినారాయణను లాగి ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. ఆదినారాయణతో కలిసి వచ్చిన సుధాకర్ బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ దేవయ్యకు సమాచారం అందించారు. సంఘటన జరిగిన స్థలానికి ఏసీపీ రవికుమార్, సీఐ దేవయ్య లు చేరుకుని బాధితుడు ఆదినారాయణను హుటాహుటిన బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునేసరికి దాడికి పాల్పడిన వ్యక్తులు పారిపోయారు.



# అనిల్ జాదవ్ యువసేన ఆధ్వర్యంలో
# కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం





(మొదటి పేజీ తరువాయి...)
మాజీ మంత్రి జోగు రామన్న మరియు, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజర య్యారు. ఈ సందర్భంగా గెలిచిన జట్లకు మొదటి బహుమతిగా రూ. 25,000/-లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. రెండవ బహుమ తిగా రూ. 15,000/- లను మాజీ మంత్రి జోగు రామన్న అందజేశారు. ఈ సందర్భంగా యువకులు ముఖ్యఅ తిథులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని యువకులకు క్రీడల్లో తప్పకుండా తమ ప్రోత్సాహం ఉంటుం దని అన్నారు. ఆట వరకే గెలుపోట ములు ఉండాలని గెలుపుతో పొగరు ఓటమితో బాధ రాకుండా ఇరు జట్టులు కూడా అనుభవాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐక్యతతో గ్రామాల అభివృద్ధి సాధ్యం : ఎంపీ జీ నగేష్

*బోథ్, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)*

ఐక్యతతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆదిలాబాద్ ఎంపీ జీ నగేష్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కౌట-బి లో గ్రామానికి చెందిన వై. లింగారెడ్డి రూపొందించిన మన ఊరు కౌటబి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటినుండి నుంచి కౌట బి గ్రామం ఐక్యతతో అభివృద్ధి చెందిందన్నారు. ఉద్యోగాలలో, చదువుల్లో, రాజకీయాల్లో, వ్యవసాయంలో చైతన్యవంతమైన గ్రామమని పేర్కొన్నారు. ఆది నుంచి గ్రామం పట్టుదలతో అనుకున్న దాన్ని సాధించే తత్వం ఉన్న గ్రామస్తులని ఎంపీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం పరంగా గ్రామస్తులు ఉద్యమాలు చేసి అనుకున్నది సాధించుకుంటున్నారన్నారు. జిల్లాలో అనేక గ్రామాలు కౌట బి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ఐక్యతతో అభివృద్ధి చెందాలన్నారు. ఉన్నత చదువులు చదివిన యువకులందరూ పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని జిల్లా కలెక్టర్ నుండి క్రింది స్థాయి వరకు ఉద్యోగాలు చేసేవారు ఉన్నారన్నారు. గ్రామంలో ఉండకుండా గ్రామం పై ప్రేమతో క్యాలెండర్ ను రూపొందించిన తీరు చూస్తే స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపీని వివేకానంద యూత్ సభ్యులు సన్మానించారు. ఎంపీ సైతం క్యాలెండర్ రూపకర్తను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు, యువజన సంఘం నేతలు పాల్గొన్నారు.

## డిజిటల్ కంటెంట్ తో మెరుగైన బోధన

### -జిల్లా కలేక్టర్ రాజర్షి షా

*ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 29, (ప్రజాజ్యోతి)*

ప్రభుత్వ విద్యా కేంద్రాల్లోను డిజిటల్ మాధ్యమాలు అందు బాటులోకి వచ్చాయని, వాటి తో బోధన చేస్తే అభ్యాసన సామర్థ్యాలు మెరుగౌతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉపకరించేలా జైనథ్ మోడల్ స్కూల్, కళాశాల వృక్షశాస్త్ర అ ధ్యాపకుడు గోస్కుల సత్యానా రాయణ రూపొందించిన ఉచి త డిజిటల్ కంటెంట్ ను ఆయ న ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించా రు. ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరానికి సంబం ధించిన అధ్యాయాలను పరి శీలించారు. ప్రభుత్వ జూనియ ర్ కళాశాలు, మోడల్ స్కూల్ , కేజీబీవీ విద్యార్థుల కోసం ఇంగ్లీ ష్ మీడియం లో రూపొందించి న కంటెంట్ ఇటు బోర్డు పరీక్షల తో పాటు అటు నీట్ లాంటి పోటీ పరీక్షలకు ఉపయోగ ప డేలా తయారు చేసినట్లు సత్యనారాయణ తెలిపారు. సీడీ, లింక్, క్యూ ఆర్ కోడ్ ద్వారా ఉచితంగా ఈ సదుపాయం కల్పి స్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్ర మంలో జిల్లా విద్యాశాఖ అధి కారి ప్రణీత, కేజీబీవీ జిల్లా ప్ర త్యేక అధికారి ఉదయశ్రీ, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఆరోగ్య పాఠశాల సంధాన కర్త అజ య్, ప్రిన్సిపల్ లుందే రాము పాల్గొన్నారు.

## కార్యకర్త తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

*జన్నారం, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)*



జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శాకీర్ అలీ తండ్రి అంత్యక్రియల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పాల్గొన్నారు. శాకీర్ అలీ తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం సాయంత్రం కవ్వాల్ గ్రామానికి వచ్చి శాకీర్ అలీ తండ్రి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పాల్గొన్న నాయకులు

*బెల్లంపల్లి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)*



బెల్లంపల్లి ఏమ్మెల్యే గడ్డం వినోద్ నాయకత్వం లో 31 వ వార్డులో అధికారులు చేపడుతున్న ఇందిరమ్మ సర్వే కు ప్రజలు సహకరించి పూర్తి వివరాలు అందచేయాలనీ కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం ప్రజల ప్రభుత్వం అందరికి ప్రభుత్వ పథకాలు అందచేస్తారని అన్నారు...ఎన్నికల మేనిపోస్టులో ఇచ్చిన ఆరు పథకాల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి అడుగు వేసిందని, అందులో భాగంగా ఇంటింట చేపడుతున్న ఇందిరమ్మ సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ యువజన ప్రధానకార్యదర్శి బుకాల రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లెంకల సన్నియాదవ్, ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సర్వేలో వార్డు ప్రజలు నల్మల శ్రీనివాస్, శ్రీకాంత్, మురళి పాల్గొన్నారు.

## గుడ్ న్యూస్ పేర్లతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను మభ్యపెట్టడం వద్దు

### ఇచ్చిన హామీలను అమలు చెయ్యడం కావాలి - లేకుంటే పోరాటమే....

### అంగన్వాడీల జిల్లా సదస్సులో సీఐటీయు పిలుపు

*బెల్లంపల్లి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)*



తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) మంచిర్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని తాపీ సంఘం భవనంలో జిల్లా అధ్యక్షురాలు భానుమతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అబ్బోజు రమణ, దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకపోవడం వల్ల ఆ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయిన అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు, అసంఘటితరంగా కార్మికుల సమస్యలు, ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు , ఇవి ఏవి కూడా ప్రభుత్వం అమలు చేయట్లేదు. శ్రీ, శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి ఐన సీతక్క పదేపదే గుడ్ నైట్ గుడ్ న్యూస్ అంటూ కాలయాపన చేస్తూ అంగన్వాడీ ఉద్యోగుల మౌనాన్ని చూస్తున్నారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని మరోసారి హెచ్చరిక చేస్తున్నాం. సంకె రవి సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికుల రక్షణ చట్టాలను రద్దు చేసి, కార్పోరేట్లకు ఊడిగం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది. ఐసిడిఎస్ కు బడ్జెట్ ను తగ్గిస్తూ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పలి. మనకు అన్ని హక్కులు కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని పార్లమెంటు సాక్షిగా అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. భానుమతి అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలి. మినీ నుండి మేన్ ఐన టీచర్లకు మెయిన్ జీతం వేయాలి. టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలి. వయసు పైబడిన వాళ్లకు జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలి. ప్రభుత్వం నుండి అంగన్వాడి సెంటర్ కు సరఫరా అయ్యే సరుకులు, వస్తువులు నాణ్యతగా పంపించాలి. రెండు ఆన్లైన్ యాప్ లు, ఆఫ్లైన్ రిజిస్టర్లు రాయడంతో అనేక ఇబ్బందులు పడుతున్నాము. ఆన్లైన్ యాప్ లు తొలగించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు , ఇంటి అద్దెలు పెంచాలి. ప్రభుత్వమిచ్చే ఇందిరమ్మ ఇండ్లు , ఇళ్ల స్థలాలు అంగన్వాడీ ఉద్యోగులకు ఇవ్వాలి. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. అర్హులైన ఆయాలను టీచర్ గా ప్రమోషన్ చేయాలి. అంగన్వాడి ఉద్యోగుల పట్ల ఐసిడిఎస్ అధికారుల వేధింపులు ఆపాలి. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జిల్లాలోని అధికారులు జిపిఎస్ ఫోటోల పేర్లతో అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇది సరైంది కాదు. ఇప్పటికే అధికారులకు చెప్పాము. జిపిఎస్ ఫోటోలు పెట్టే దానిని విరమించుకోవాలి లేకుంటే ఆందోళన పోరాటాలు చేస్తాము. ఈ కార్యక్రమంలో రాజమణి అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి, అనురాధ సత్యవతి శంకరమ్మ విజయలక్ష్మి సబిత శారద ప్రవీణ లావణ్య స్వాతి గిరిజ స్రవంతి మరియు దాసరి రాజేశ్వరి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు , శోభ, దాగం రాజారాం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు, దేవదాస్ బెల్లంపల్లి మండల కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూప అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది

*బెల్లంపల్లి, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి)*




మంచిర్యాల జిల్లా; బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ అమ్మ ఒడి శాశ్వత దాతలు మరియు అమ్మ ఒడి సభ్యులు ముల్కాల చెంద్రయ్య గారు 500/-,శ్రీకాంత్ రైల్వే ఉద్యోగి 1000/-గొడుగుల మహేష్ 500/-,గొర్ల శ్రీనివాస్ 1500/-,గొడిసెల తిరుపతి 500/-,మిట్టపెల్లి మల్లేష్500/-దండెరాజేష్ 500/-,సబ్బని నరేష్,500/-,గొడుగుల మహేష్ ఫ్రెండ్ గుజార్ రాహుల్ సింగ్ 70,ఇనుకొండ రమాదేవి-ప్రసాద్ దంపతులు హైదరాబాద్ వారు 1116/-,మరాఠీ నవీన్ 500/-,హనుమాండ్ల ప్రత్యూష పుట్టినరోజు సందర్భంగా 1000/-,కరిష్మా పుట్టినరోజు సందర్భంగా 1000/- విరందరి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు,కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 305వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,మల్లక్క, రంగ సురేష్, మేదరి రవి, లెంకల శ్రావణ్ కుమార్ (సన్నియాదవ్)యం డి యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి,కామేర శివ పాల్గొన్నారు.

# మన ఊరు కౌరఠ బి క్యాలెండర్ ఆవిష్కరణ

**–గ్రామం పేరుతో క్యాలెండర్ విడుదల మంచి ఆలోచన**

**–గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి**

**–అందరికీ అందుబాటులోనే**

**–బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**





*బోథ్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి )*

బోథ్ మండలంలోని కౌరఠ బి గ్రామం లో ఆదివారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మన ఊరు కౌట బి నూతన క్యాలెండర్ విడుదల లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ముందుగా గ్రామస్తులు ఆయనను ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు యాల్ల లింగారెడ్డి మన ఊరు కౌరఠ బి పేరుతో 2025 క్యాలెండర్ ఆలోచన చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు .ముఖ్యంగా ప్రత్యేకంగా ఇలా గ్రామం పైనే క్యాలెండర్ రూపకల్పన చేసి ఉచితంగా గ్రామంలో ప్రతీ కుటుంబానికి అందజేయాలని వచ్చిన తలంపు మంచి శుభ పరిణామమని తెలిపారు. అలాగే యాల్ల లింగారెడ్డి కి గ్రామంపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని, గ్రామంలో ప్రతీ ఒక్కరికీ గ్రామంపై ప్రేమ ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని, తెలియజేశారు. అంతేకాకుండా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న అందరూ ఐక్యమత్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని ఎలాంటి అవసరం ఉన్న మీ అన్నగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం గ్రామంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బోనాల జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులతో మాట్లాడుతూ గుడి నిర్మాణం పూర్తి చేసే బాధ్యత నాది అని అన్నారు. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేయిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూట్యూబర్ల సమావేశం



*నిర్మల్ అర్బన్ డిసెంబర్ 29 ( ప్రజాజ్యోతి )*

యూట్యూబర్ల సమావేశం ఆదివారం నిర్మల్ పట్టణంలోని TNGO భవనం లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ రాజ్యంగానికి లోబడి ప్రచురణలు చేస్తున్న విలేకరుల పై దాడులు అరికట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులకు, విలేకరులకు అక్రిడిటేషన్ లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నివర్తించే విధంగా చూడాలన్నారు. త్వరలో నిర్మల్ జిల్లా యూట్యూబ్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ చేస్తామని పేర్కొన్నారు. ఇందులో.. మొహమ్మద్ ఉస్మాన్, కృష్ణముదిరాజ్, భోజన్ననాని, రషీద్ ఆలం, నర్సయ్య, శంకర్, భీమేష్, శ్రీనివాస్, మధుకర్, శ్రీనివాస్, రాజు, ఇసాక్ అలీ, తదితరులు ఉన్నారు.

# గోశాల అభివృద్ధికీ కృషి చేద్దాం



*నార్నూర్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి )*

అందరి సహకారంతో గోశాలను అభివృద్ధి చేద్దామని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. గోశాల అభివృద్ధి విధి విధానాల కొరకు నార్నూర్ మండల కేంద్రలోని గోశాలలో సమావేశం నిర్వహించారు. గోమాతల రక్షణ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకుందామని అన్నారు. కార్యక్రమంలో బిజెపి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జ్ఞానోబా పుష్కర్, బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్, జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తమ్, పంచాయతీరాజ్ DE ధర్మేందర్ ఆడే, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు వసంత్ ఆడే, గజానంద్ సెట్ , విశాల్ సెట్ , చాలూర్ కర్ ప్రకాష్, మాజీ ఎంపిటిసి రాథోడ్ రమేష్, తాకృ నాయక్, మాజీ సర్పంచ్ రాథోడ్ సావిందర్, రామ్ నివాస్, సంతోష్ కుల్తే, అన్న భావు సాటే అధ్యక్షులు కొర్రల మహేందర్, ధర్మ రక్షిత్, జాదవ్ సురేష్, చవాన్ మోహన్, పవార్ గజేందర్, జాదవ్ నానేష్, దీపక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గోశాల మండల కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా ధర్మేందర్ ఆడే, అధ్యక్షులు జ్ఞానోబా పుష్కర్, జనరల్ సెక్రెటరీ గజానంద్ సెట్ , కోశాధికారి విశాల్ సెట్ , ఉపాధ్యక్షులుగా మాజీ సర్పంచ్ సావిందర్, కుల్తే సంతోష్‌లను ఎన్నుకున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయావకాశాలను అంది పుచ్చుకోవాలి

**కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**యువజన కాంగ్రెస్ విజేతలకు సన్మానం**





*ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి )*

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిలసికట్టుగా విజయ అవకాశాలు అంది పుచ్చుకోవా లని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పిలుపుని చ్చారు. ఇటీవల నిర్వహించిన యువజన కాం గ్రెస్ ఎన్నికలలో విజయం సా ధించిన జిల్లా అధ్యక్ష కార్యదర్శ సభ్యులను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా హాజరైన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నూ తనంగా ఎన్నికైన నాయకుల ను అభినందిస్తూ, మరింత భ విష్యత్తులో ఇదే స్ఫూర్తిదాయ కంగా తీసుకుని ముందుకు సా గాలని ఆకాంక్షించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడు తూ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రతీ ఒక్కరికీ శుభాభినందనలు తెలి యజేసారు. ఇదే స్ఫూర్తితో రా నున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మరింత కష్టపడి విజయావకా శాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. కేవలం వ్యక్తుల కోసం కాకుండా పార్టీ కోసం కష్టపడాలని, ఒక సాధారణ కా ర్యకర్తగా దాదాపు 20 ఏళ్లుగా పార్టీకో సంకష్టపడుతూ ఉన్న తనకి డిసిసి అధ్యక్షపదవి అడిగే అవకాశం వచ్చిందని అన్నారు. గెలిచిన యువ నాయకులు అందరూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే స్థాయి పదవికి సైతం పోటీ చేసేలా కష్టపడాలని, అవసరం వచ్చినా తా ను అండగా ఉంటానని భరోసానిచ్చారు. ప్రజల క్షేమాన్ని కాం క్షిస్తూ, నిబద్ధతతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్య క్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి శాంతన్ రావ్, ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షు డు నహీద్, ఉపాధ్యక్షుడు రూపెష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అర్ఫత్, పరమేశ్వర్, బోథ్ నియోజకవర్గ అధ్యక్షుడు పొతారెడ్డి, ఉపాధ్యక్షుడు అనీష్, టౌన్ ప్రెసిడెంట్ సుగత్, ఉపాధ్యక్షుడు రంజిత్, జైనత్ అధ్యక్షుడు రాకేష్‌లతో పాటు ఈ కార్యక్రమంలో మావల మండల అ ధ్యక్షులు చంద్రశేఖర్, నలిమెల నవీన్ రెడ్డి, నరసింహ చారి, ఫే రోజ్ ముఖ్య నాయకులు, కా ర్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి బోనాల జాతరలో పాల్గొన్న ఆడే గజేందర్



*బోథ్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి )*

బోథ్ మండలం లోని కౌట బి గ్రామం లో ఆదివారం శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బోనాల జాతరలో బోథ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు మంగళారతులతో పాటుగా డిజె డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ గ్రామస్తులతో మాట్లాడుతూ గుడి నిర్మాణం పూర్తి చేసే బాధ్యత నాదే అని అన్నారు. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంజారా రచయితల వేదిక ఆధ్వర్యంలోతండాల్లో భజన ప్రచారం



*ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి )*

తమ గాత్ర భజనాలతో తండా తండాల్లో భజన సాహిత్యంతో బంజారా సంస్కృతి సంప్రదా యమును జాగృతి చేస్తున్న భజనకారులను ఉత్సాహ పరి చి భజనకారులను సత్కరించి వారిని పరశురామ్ పురస్కారముతో సన్మానించే మహోన్నతమైన కార్యక్రమమును జరి పించేందుకు బంజారా రచయి తల వేదిక ఆధ్వర్యంలో ఘన కార్యాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమం జనవరి 5 న ఆది వారం జాదవ్ చత్రునాయక్ ఫంక్షన్ హాల్ పెర్కగూడ లో ఏర్పాటు చేయడం జరుగు తుందని నిర్వాహకులు తెలి పారు. అందుకు బంజారా రచయితల వేదిక తండా తం డాల్లో భజనకారులకు ఆహ్వాన పత్రికను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్వశ్రేష్ఠ అతి థిగా పౌరదేవి పీఠాధిపతి బా బుసింగ్ మహారాజ్ వస్తు న్నార ని ముఖ్య అతిథిగా డాక్టరు గోనా నాయక్ , విశిష్ట అతథు లుగా రాథోడ్ భీంరావ్, ధర్మా నాయక్, రాథోడ్ ప్రకాశ్ , గౌరవ అతిథులుగా కవన కోకిల జా దవ్ బంకట్ లాల్, రాథోడ్ శ్రావణ్, అల్లాఉద్దల్ , ప్రత్యేక అతిథిగా ధారవత్ ప్రవీణ్ నా యిక్ వస్తున్నారని బంజారా రచయితల వేదిక అధ్యక్షులు డాక్టర్ ఇందల్ సింగ్ బంజారా, ప్రధాన కార్యదర్శి జాదవ్ ధరం సింగ్, సభ్యులు జాదవ్ మురళి, చవాన్ పరమేశ్వర్, వినోద్, గోవింద్, ముకుంద్, సురేష్ తె లిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామ గ్రామం నుండి నాయక్, కార్ భారి, డావ్, గెర్య, మాన్కరి, సమస్త బంజారా ప్ర జలు హాజరై కార్యక్రమాన్ని విజ యంతం చేయాలని కోరారు.

## అక్రమంగా తరలిస్తున్న టేకు కలప పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు




**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి)**

ఆదివారం తెల్లవారు జామున 3.00గంటల సమయంలో దుండగులు ఇచ్చోడ మండలం సిరిచెల్మ గ్రామం వైపు నుండి హరినాయక్ తాండా అడ్డ దారి మార్గంలో ఇచ్చోడ వైపు అక్రమంగా సైకిల్ మోటర్ పై రూ.లు 27,200/= విలువైన 12 టేకు సైజులు తరలిస్తుండ గా రాత్రి గస్తీలో కాపుకాసి పట్టుకున్నట్లు ఆదిలాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ రేంజ్ అధికారి గంటల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దుండగులు పారిపోగా కలపను, కలప తరలిస్తున్న బైక్, దుండగులకు అధికారుల సమాచారం తెలిపే పైలట్ సైకిల్ మోటారు లను స్వాదిన పరుచుకొని కేసు నమోదు చేసి దుండగుల వివరాల కొరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సజన్ లాల్, విశ్వజిత్, నౌసిలాల్, శివచరణ్ బీట్ అధికారులు, సాయి డ్రైవర్ లు పాల్గొన్నారు. ఇలా కలప ను అక్రమంగా తరలిస్తున్న వారి పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి)**



మాల సంఘ నేతలతో సమావేశం నిమిత్తం ఆదిలాబాద్ కి వచ్చిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి పట్టణం లోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని దర్శించారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి శ్రేణులతో కలిసి ఆయనకు ఘన స్వాగతం పలికారు. తన ఛాంబర్ లో ఆయనను శాలువాతో సత్కరించి కొద్ది సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాల సంఘనేతలు, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, మాజీ జడ్పీటీసీ లు గోక గణేష్ రెడ్డి, కొండ గంగాధర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి, నాయకులు డేరా కృష్ణ రెడ్డి, కందుల సుకేందర్, రాకేష్, నరిగి ఆశన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎస్ఐ

**జన్నారం, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)**

నేరాల నియంత్రణకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జన్నారం మండల ఎస్ఐ రాజ వర్ధన్ కోరారు. ఆదివారం జన్నారం మండలం ఇందన్పల్లిలో దుకాణదారులకు, ఆటో డ్రైవర్లకు, ప్రజలకు సీసీ కెమెరాల ఉపయోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో విపిఓ శ్రీనివాస్, దుకాణదారులు, డ్రైవర్లు ఉన్నారు.



# జై బజరంగ్ యూత్ కబడ్డీ టౌర్నమెంట్ కు హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

### గ్రూప్ 4 ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం

### కబడ్డీ క్రీడాకారులకు టౌర్నమెంట్ అయ్యేంత వరకు సొంత డబ్బులతో భోజన వసతి

### మొదటి బహుమతి రూ. 25 వేలు

### ముందుగా కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి)**





భీంపూర్ మండలంలోని బెల్సరి రాంపూర్ గ్రామంలో గత మూడు రోజుల నుంచి కొనసాగుతున్న జై బజరంగ్ యూత్ కబడ్డీ టౌర్నమెంట్ లకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా కబడ్డీ క్రీడకారులతో పరిచయం చేసుకుని టాస్ వేసి యువకులతో కలిసి కబడ్డీ ఆడి ప్రోత్సాహం అందించారు. కబడ్డీ టౌర్నమెంట్ కు విచ్చేసిన ఎమ్మెల్యే ను ఈ సందర్భంగా గ్రామస్తులు, యువకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ యువకులకు ప్రోత్సాహం అందించడానికి ఏ సమయమైన, ఏ ప్రాంతమైన ఎలాంటి వాతావరణం ఉన్నా వస్తానని యువకులు క్రీడల్లో చురుగ్గా పాల్గొంటూ రాజకీయా ల్లో కూడా రావాలని అన్నారు. వివిధ గ్రామాల నుంచి దాదాపు 130 టీంలు వచ్చి ఆడుతున్నారంటే క్రీడలపై ఉత్సాహం తో వస్తున్నారని, వచ్చిన టీంల కు భోజన వసతి సొంత డబ్బులతో ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. గెలిచిన జట్టుకు మొదటి మహుమతిగా రూ. 25,000/- లను అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన మర్సకొల దిలీప్ ఇటీవల గ్రూప్ 4 ఉద్యోగం సాధినందుకు ఎమ్మెల్యే శాలువతో సన్మానించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.









# సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను చర్చలకు పిలవాలి

### – మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రఘునాథ్

**నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):**

నస్పూర్ కలెక్టరేట్ ముందు నిరావధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను చర్చలకు పిలువకపోతే బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్లను ముట్టడిస్తాం అని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు గత 20 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఉద్యోగులకు సంఘీభావం తెలుపడం జరిగింది. 20 రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యుగులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం కనీసం చర్చలకు పిలవకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనం అదే విధంగా జిల్లాలో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలు ఇప్పటి వరకు ఎందుకు ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం లేదని రఘునాథ్ ప్రశ్నించారు. ఉద్యోగులను రెండు రోజుల్లో చర్చలకు పిలువకపోతే




బీజేపీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కలెక్టరేట్లను ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల కృష్ణ మూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, సత్రం రమేష్, బేతు రవి, గడ్డం స్వామి రెడ్డి, కిషోర్, వంశీ, మనీష్ తదితరులు పాల్గొన్నారు.